# పటాన్‌చెరు మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చి దిద్దుతా

**● పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు, జనవరి 2 : పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్మన్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14ఎకరాల సువిశాల మార్కెట్ స్థలం ఉండటం అన్ని రకాలుగా కలిసివచ్చే అంశం అన్నారు. త్వరలోనే పటాన్‌చెరు మార్కెట్‌కు చక్కటి డిమాండ్ రాబోతుందన్నారు. ఇటీవల రూ. 23కోట్లతో 160 దుకాణాలు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. రైతులకు మెరుగైన వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో పలు రకాలు హోల్‌సేల్ వ్యాపారాలు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేస్తామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే**

అమీన్‌పూర్, జనవరి 2: అమీన్‌పూర్ మున్సిపల్‌లోని 9,10,20 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహగౌడ్, కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు బోయిని బాల మణిబాలరాజు, కొల్లూరు మల్లేశ్, అనిరుధ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్లేశ్, కొండా లక్ష్మణ్, అనిల్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## కొత్తూర్‌లో వికసిత్ భారత్

కోహీర్, జనవరి 2 : మండలంలోని కొత్తూర్‌లో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నవీన్‌కుమార్, ఎంపీహెచ్‌ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పూలమ్మ, ఉప సర్పంచ్ షఫీయొద్దీ న్, కార్యదర్శి మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

సంగారెడ్డి, జనవరి 2 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహా ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని విద్యానగర్‌లోని మంత్రి నివాసంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుతో కలిసి యూనియన్ మంత్రికి, విద్యాధికారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెలా మొదటి తేదీ నాడే వేతనాలు జమ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని మంత్రి దృష్టికి ఉపాధ్యాయులు తీసుకొచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడుశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్యయాదవ్, రాజారెడ్డి, జీవన్‌రావ్, జాకీర్ హుస్సేన్, భాస్కర్, నాయకులు నాసర్ పటేల్, బిచ్చ య్య, విజయభాస్కర్, హేమలత, గీతామాధురి ఉన్నారు.



టీపీటీఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

సంగారెడ్డి, జనవరి 2 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్ మంగళవారం పట్టణంలోని క్యాంపుకార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కంది జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, డాక్టర్ శ్రీహరి, కాసాల రాంరెడ్డి, నాగరాజుగౌడ్, నాగన్న పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

## కిషన్‌నాయక్ తండా పాఠశాల తనిఖీ

సిర్గాపూర్, జనవరి 2 : మండలంలోని కిషన్‌నాయక్ తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శంకర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ మేరకు విద్యార్థుల అభ్యాసన తీరు, ఉపాధ్యాయుల బోధన అంశాలపై పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, టీచర్ల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. బోధనా సామర్థ్యాలను మరింత పెంచాలని టీచర్‌కు సూచించారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి 2: పట్టణంలోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద సోమవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పడిపూజ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.



## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్పీ రూపేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ శరత్‌కుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– సంగారెడ్డి, జనవరి 2

## ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

రామచంద్రాపురం, జనవరి 2 : అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లోని జ్యోతినగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం దరఖాస్తుదారులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైనా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈ ప్రభు, యాదయ్యగౌడ్, ప్రమోద్‌గౌడ్, సతీశ్, పవన్, నాగేశ్వర్‌రావు, మల్లేశ్ పాల్గొన్నారు.



జ్యోతినగర్‌లో మహిళ నుంచి దరఖాస్తు తీసుకుంటున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

# సీఎం రేవంత్‌రెడ్డికి మల్లన్న కల్యాణ పత్రిక అందజేత



సీఎం రేవంత్‌రెడ్డికి కొమురవెల్లి ఆహ్వాన జ్ఞాపిక అందజేస్తున్న అర్చకులు

చేర్యాల, జనవరి 2 : సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలోని మల్లన్న క్షేత్రంలో ఈనెల 7న నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం ఆలయ అర్చకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైదరాబాద్‌లో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ ఈవో కల్యాణ్ ఆహ్వాన పత్రికలు, స్వామి వారి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు పాల్గొన్నారు.



హెచ్‌పీ పెట్రోల్ బంకులో పెట్రోల్ కోసం బారులుతీరిన వాహదారులు

## పెట్రోల్ బంకుల వద్ద బారులుతీరిన వాహనదారులు

రామచంద్రాపురం/గుమ్మడిదల/జిన్నారం/బొల్లారం, జనవరి 2 : పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు మంగళవారం ఉదయం నుంచి బారులు తీరారు. కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన చట్టంలో హిట్ అండ్ రన్ కేసుల్లో నిబంధనలు కఠినంగా ఉండడంతో దేశ వ్యాప్తంగా ట్రక్కు డ్రైవర్లు నిరసన బాట పట్టారు. ఈ నేపథ్యంలో పెట్రోల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పెట్రోల్ బంకుల్లో ఇంధన కొరత ఏర్పడింది. ఉదయం నుంచి పెట్రోల్ బంకులకు వాహనదారులు పోటెత్తారు. అప్పటి వరకు బంకుల్లో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలను విక్రయించి నో స్టాక్ బోర్డులు పెట్టారు. బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకోవడానికి వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూ కట్టారు. ట్రక్కు డ్రైవర్ల నిరసనతో వాహదారులకు పెట్రోల్, డీజిల్ దొరకక ఇబ్బందులు పడ్డారు.

## ఇంటింటికీ రాములోరి అక్షింతలు

సదాశివపేట, జనవరి 2: రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను మంగళవారం గడపగడపకు వితరణ చేశారు. అక్షింతల శోభాయాత్ర స్థానిక చెన్న బసవేశ్వర మందిరం నుంచి ప్రారంభమై గడి మైసమ్మ మందిరం, మార్వాడి హనుమాన్ మందిరం గుండా పట్టణంలోని 14వ వార్డులో అక్షింతల వితరణ శోభయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నబసవేశ్వర, గడి మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్రను నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**NOTICE**

Notice is hereby to the general public. That my client namely **KAIRIKA SHIVAJI S/O RAJANNA** R/o Vemulawada Town and Mandal of Rajanna Sircilla District has purchased the newly constructed house (house number not yet allotted) in the plot No. 90 area 34 Sq. yards in part of plot No. 89 area 157 Sq. yards totally admeasuring area 191 sq. yards in Sy. Nos. 1033/ఆ, 1030, 1034, 1029 & 1111 bounded as East: Remaining in Plot No. 90, West: Remaining area in Plot No. 89, North: 30 feet wide road & South plot Nos. 92 & 95 situated at Ameenpur Municipality and Mandal of Sangaredddy District from **NAVULURI VENUGOPAL RAO S/O NARAYANA** R/o H.No. 1-140-1, Yedlurupadu Near YSR Statue, Zarugumalli Mandal of Prakasham District, who got the above said plots vide Regd. Release deed Doc. No. 2529 of 2023 and the Regd Sale deed doc. No. 26793 of 2021 at S.R.O Sangareddy and has paid token advance to the said vendor. That my client is going to cause registration in favour of him with his own expenses from the above said person within 15 days after paying the total sale consideration amount. If anybody have any rights and interests over the said property. They may contact to me or my client on cell phone No. 9440391330 with the documents if any for proof within (7)seven days from the date of this publication. Otherwise my client shall pay the total sale consideration amount to the said vendor and cause it's sale deed registration with the expenses of my client.

Sd/- **KATHUBANDA NARSINGA RAO,**
**Advocate**
Vemulawada. Dist: Rajanna Siricilla. Cell: 92465 61444